## ఐదుగురికి మూడేళ్ల జైలు

జైపూర్, జూన్ 19: 2016 సంవత్సరంలో కుందారం గ్రామానికి పోటు తిరుపతికి సింగరేణి ఉద్యోగం ఇప్పిస్తామని రూ. 10 లక్షలు తీసుకొని మోసం చేసిన రామకృష్ణాపూర్‌కు చెందిన ఎడ్ల రాజిరెడ్డి, కొత్తగూడెంకు చెందిన ఉండేటి ప్రశాంత్ కుమార్, వెంకట నిర్మల్ కుమార్, కొత్త వెంకటయ్య, హర్షవర్ధన్ రావుపై జైపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసు విచారణలో భాగంగా సోమవారం చెన్నూర్ కోర్టులో నిందితులను విచారణకు హాజరుపర్చగా పీపీ ప్రేమలత సాక్షులను ప్రవేశపెట్టారు. ఈ విచారణలో నేరం రుజువు కావడంతో నిందితులకు చెన్నూర్ జడ్జి సీహెచ్ సంపత్ మూడేళ్ల జైలు శిక్షతోపాటు ఒక్కొక్కరికీ రూ. 5 వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారని ఎస్ఐ ఉపేందర్‌రావు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం 16k to 18k ఏజెంట్ కమీషన్ 3k, Ph: 9640258899, 9640468899.
NT-307988-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

# స్వరాష్ట్రంలోనే మెరుగైన విద్య, వైద్యం



బబ్బెరచెలుక గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్



ఆలుగామ గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్

- ప్రభుత్వ విప్ బాల్క సుమన్

కోటపల్లి, జూన్ 19 : స్వరాష్ట్రంలోనే మెరుగైన విద్య, వైద్యం అందుతుందని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. మండలంలోని బబ్బెరచెలుక, ఆలుగామ, ఎదుల్లబంధం, రొయ్యలపల్లి, పిన్నారం, నాగంపేట గ్రామాల్లో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ సెంటర్లు, నూతనంగా నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ పనులను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి సాధించిందన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న తుంతుంగా వాగుపై బ్రిడ్జిని ఏడాదిలోపే నిర్మించామని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చెన్నూర్ నియోజకవర్గంలోని దాదాపు లక్ష ఎకరాలకు సాగు నీరు అందించేందుకు రూ.1658 కోట్ల వ్యయంతో చెన్నూర్ ఎత్తిపోతల పథకానికి ఇటీవలే సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారన్నారు. జరిగిన అభివృద్ధిపై త్వరలోనే కర పత్రాలను ముద్రించి గ్రామాల్లో పంపిణీ చేస్తామని చెప్పారు. ఓట్ల కోసం త్వరలో నాయకులు వస్తారని, వారి మాటలు నమ్మవద్దని కోరారు. అలాగే బబ్బెరచెలుక, ఆలుగామ, రొయ్యలపల్లి, ఎదుల్లబంధం, నాగంపేట గ్రామాల్లో రూ.12.60 లక్షల వ్యయంతో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాలు, ఆలుగామ, పిన్నారం గ్రామాల్లో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ పనులను విప్ సుమన్ ప్రారంభించారు. అలాగే బబ్బెరచెలుక-రాజారం గ్రామాల మధ్యన వాగు పై నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో జడ్పీ కోఆప్షన్ సభ్యుడు అజ్గర్ మోహియొద్దీన్, వైస్ ఎంపీపీ వాల శ్రీనివాస్ రావ్, పీఏసీఎస్ చైర్మన్ పెద్దపోలు సాంబాగౌడ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ గుర్రం రాజన్న, ఏఎంసీ వైస్ చైర్మన్ భైసా ప్రభాకర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎరినాగుల ఓదెలు, నియోజకవర్గ కోఆర్డినేటర్ ముల్కల్ల శశిపాల్ రెడ్డి, యూత్ అధ్యక్షుడుఉ మారిశెట్టి విద్యాసాగర్, ఎంపీడీవో కే భాస్కర్, పీఆర్ ఏఈ రాజశేఖర్, సర్పంచ్‌లు శంకరమ్మ, కుమ్మరి సంతోష్, గట్టు లక్ష్మణ్ గౌడ్, దాగామ రాజు, రజిత, నిర్మల, లస్మక్క, పద్మ, ఎంపీటీసీ చేకుర్తి సంగీత, గోమాస రజిత, మారిశెట్టి తిరుపతి, చంద్రగిరి శంకరయ్య, మండల నాయకులు మంత్రి రామయ్య, పిల్లి సమ్మయ్య, ఆసంపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ పేరిట మోసం

- నిందితుడి అరెస్టు
- వివరాలు వెల్లడించిన తాండూర్ సీఐ కే శ్రీనివాస రావు

గర్మిళ్ల, జూన్ 19 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్‌లో పేరు, వివరాలు నమోదు చేస్తానని అమాయక ప్రజలను మోసం చేసిన నిందితుడిని తాండూర్ పోలీసులు అరెస్టు చేశారు. మంచిర్యాల డీసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తాండూర్ సీఐ కే శ్రీనివాస రావు వివరాలు వెల్లడించారు. ఐబీ తాండూరు వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. నిందితుడు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించగా నేరం ఒప్పుకున్నట్లు తెలిపారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండలంలోని కల్వాడకు చెందిన నాయిని బాపు దహెగాం ఆశ్రమ పాఠశాలలో సీఆర్టీగా విధు లు నిర్వహిస్తూ నెన్నెల మండలంలో ఇంటర్నెట్ సెంటర్‌ను నిర్వహిస్తున్నాడు. వచ్చే జీతం సరిపోక సులభంగా డబ్బులు సంపాదించాలని పథకం వేశాడు. ఇందుకోసం ఆన్‌లైన్ ద్వా రా బయోమెట్రిక్ మెషిన్లను (ఫింగర్ ప్రింట్) కొనగోలు చేశాడు. తాను ఆయుష్మాన్ భారత్ ఏజెంట్‌నని ఆయుష్మాన్ భారత్‌లో పేర్లు నమోదు చేస్తున్నట్లు మాయమాటలు చెప్పి అమాయక ప్రజలను నమ్మించాడు. దీంతో ప్రజల నుంచి ఆధార్ కార్డులు, బయోమెట్రిక్ ద్వారా వేలు ముద్రలు తీసుకొని ఆన్‌లైన్ రుణయాప్‌లైన పే నియర్‌బై, స్ప్రెస్ మనీ, మనీ మిత్రలో వీరి వివరాలు నమోదు చేసి వాటిలో వీరి పేరు మీద దాదాపు రూ.3 లక్షల వరకు రుణాలు తీసుకొని ప్రజలను మోసం చేసినట్లు తెలిపారు. నిందితుడిపై ఇప్పటికే మాదారం, తిర్యాణి, కాసిపేట పోలీస్ స్టేషన్లలో 10 కేసులు నమోదైనట్లు తెలిపారు. నిందితుడి నుంచి బైక్, బయోమెట్రిక్ మెషిన్, రెండు సెల్‌ఫోన్లు, మూడు డుప్లికేట్ ఆయుష్మాన్ భారత్ కా ర్డు లు, బ్యాగ్‌ను స్వాధీనం చేసుకొని, నిందితుడి ని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మా దారం ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

# సికిల్ సెల్ వ్యాధిపై అవగాహన

హాజీపూర్, జూన్ 19 : మండలంలోని వేంపల్లి గ్రామ శివారులోని ఎస్ఆర్‌కేఎం బీఎస్సీ నర్సింగ్ కాలేజీలోని విద్యార్థులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సికిల్ సెల్ వ్యాధిపై సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉందని, వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. చిన్నపిల్లల నుంచి పీజీ, పెండ్లి వయస్సు వచ్చిన వారు మ్యారేజ్‌కు ముందు హెచ్‌బీ ఏ2 రక్త పరీక్షలను చేయించుకోవాలన్నారు. ప్రతి 100 మందిలో ఐదుగురు తలసేమియా సికిల్‌సెల్ వ్యాధి గ్రస్తులున్నారన్నారు. వారిని గుర్తించి కౌన్సెలింగ్ నిర్వహించి పెళ్లిచేసుకోకుండా చూడాలన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 500 మంది బాధపడుతున్నారని తెలిపారు. జిల్లాలోని సేవ, విద్యా సంస్థలు ముందుకు వచ్చి వ్యాధిపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ప్రిన్సిపాల్ దివ్య, సుజాత, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంజిత్ కుమార్‌తో విద్యార్థులు పాల్గొన్నారు.

# బెజ్జూర్ అటవీ ప్రాంతంలో ట్రైనీ ఎఫ్‌బీవోలు

బెజ్జూర్, జూన్ 19 : తెలంగాణ రాష్ట్ర ఫారెస్టు అకాడమీ హైదరాబాద్ దూలపల్లి నుంచి ట్రైనీ ఎఫ్‌బీవోలను కోర్సు డైరెక్టర్ రామకృష్ణ, అసిస్టెంట్ కోర్సు డైరెక్టర్ రామ్మోహన్ బెజ్జూర్ అటవీ ప్రాంతానికి సోమవారం తీసువచ్చారు. బెజ్జూర్ ఊట్లు, (మత్తడి), దాని సమీపంలో పెంచుతున్న గ్రాస్ ప్లాంట్, తదితర ప్రాంతాల్లో తిప్పుతూ అడవులపై అధ్యాయనం చేశారు. అనంతరం రాబంధుల స్థావరం పాలరాపు గుట్టకు తీసుకెళ్లి బైనాక్యులర్స్ సహాయంతో రాబంధుల కదలికలను పరిశీలించారు. ప్రస్తుతం పాలరాపు గుట్టపై రెండు పెద్ద రాబంధులతో పాటు ఒక పిల్ల రాబంధు,వాటి గూళ్లు, ఉన్నాయని పేర్కొన్నారు. మొత్తం 35 మంది ట్రైనీ ఎఫ్‌బీవోలకు ఆరు నెలల శిక్షణలో భాగంగా వారిని బెజ్జూర్ అటవీ ప్రాంతానికి వచ్చినట్లు తెలిపారు. బెజ్జూర్ రేంజ్ యానిమ ల్ ట్రాకర్స్ సిబ్బంది, ట్రైనీ ఎఫ్‌బీవోలు ఉన్నారు.

పాలరాపు గుట్టపై రాబంధులను పరిశీలిస్తున్న అధికారులు, సిబ్బంది ➤



## దహెగాంలో కల్తీ మద్యం పట్టివేత



దహెగాం మండలకేంద్రంలో పట్టుబడిన మద్యం సీసాలు

కాగజ్‌నగర్, జూన్ 19 : కాగజ్‌నగర్ డివిజన్‌లోని దహెగాం మండలంలో గల చెస్వి వైన్‌షాపులో సోమవారం కల్తీ మద్యం పట్టుబడింది. స్థానికుల ఫిర్యాదు మేరకు దహెగాం మండలానికి చెందిన యజమాని నారాయణకు చెందిన చెస్వి వైన్ షాపులో రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ లతీఫ్, కాగజ్‌నగర్ ఎక్సైజ్ ఎస్ఐ రాజేందర్ బృందం తనిఖీ చేపట్టింది. మద్యాన్ని పరీక్షించగా ఓసీ 375 ఎంఎల్ 14 బాటిళ్లలో వాటర్ కలిపినట్లు తేలిందన్నారు. షాపులో పనిచేసే చందు, కమలాకర్, ప్రవీణ్‌పై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు రాగానే వైన్‌షాపును సీజ్ చేస్తామని చెప్పారు. అలాగే కాగజ్‌నగర్ వైన్‌షాపుల్లోనూ తనిఖీలు నిర్వహించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై స్థానిక ఎక్సైజ్ సీఐ విలాస్ మాట్లాడుతూ నిబంధనల ప్రకారం మద్యం విక్రయించాలని, కల్తీలకు, అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరిగితే ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## బుద్ధ విగ్రహం సందర్శన

సిర్పూర్(టీ), జూన్ 19 : మండలకేంద్రంలోని నాగమ్మ చెరువులో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రతిష్ఠించిన గౌతమ బుద్ధుడి విగ్రహాన్ని సోమవారం సిర్పూర్(టీ) జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి పీ రవి సతీమణితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పరిసరాలను పరిశీలించారు. బుద్ధ విగ్రహం బాగుందని ప్రశంసించారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జూన్ 19: జిల్లాలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న 1996 బ్యాచ్‌కు చెందిన బీ వినోద్ కుమార్ (52) గుండెపోటుతో మృతి చెందాడు. ఈయన కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆదివారం రాత్రి గుండెపోటు రాగా, దవాఖానకు తీసుకెళ్తుండగా మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎస్పీ కే.సురేశ్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. తక్షణ సాయంగా అంత్యక్రియల కోసం రూ. 20 వేల ఆర్థిక సాయాన్ని జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌తో ఆదిలాబాద్‌కు పంపించారు. కుటుంబ సభ్యులకు ఎలాంటి సహాయం కావాలన్నా జిల్లా పోలీస్ యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## అక్రమ కట్టడాల కూల్చివేత

శ్రీరాంపూర్, జూన్ 19: జాతీయ రహదారి విస్తరణలో భాగంగా శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ వద్ద అక్రమ కట్టడాలను సోమవారం కూల్చివేశారు. నస్పూర్ మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేశ్, జాతీయ రహదారి ఈఈ ఎండీ అమీర్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ కాలనీ బస్టాండ్ వద్ద గల వ్యాపార సముదాయాల కట్టడాలను తొలగించారు. రహదారికి మధ్య నుంచి 66 ఫీట్ల వరకు విస్తరణ కోసం కట్టడాలను తొలగించామని, ఇందుకోసం వ్యాపారులకు నోటీసులు ఇచ్చినా తొలగించకపోవడంతో సోమవారం పోలీస్ బందోబస్తుతో జేసీబీ సహాయంతో కట్టడాలను తొలగించారు. ఈ సందర్భంగా వ్యాపారులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. తాము ఎమ్మెల్యే దివాకర్‌రావును కలిసి 60 ఫీట్ల వరకే తొలగించాలని కోరిన మేరకు తమ సముదాయాలకు 60 ఫీట్ల వరకు కాంట్రాక్టర్ మార్కింగ్ ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం ఎన్‌హెచ్ అధికారులు 66 ఫీట్ల వరకు అన్యాయంగా తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలతో వాగ్వాదాలు, ఆందోళనల మధ్య ఇరువైపులా పూర్తి స్థాయిలో కట్టడాలు తొలగించి రోడ్డు విస్తరణకు లైన్ క్లియర్ చేశారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నెన్నెల, జూన్ 19 : నెన్నెల పోలీస్‌స్టేషన్ పరిధిలోని కుమ్మరి వాగు నుంచి అక్రమంగా ఇసు క తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ శ్యాం పటేల్ తెలిపారు. ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించామని పేర్కొన్నారు. తదుపరి చ ర్యల కోసం నెన్నెల తహసీల్దార్‌కు నివేది క అందించినట్లు పేర్కొన్నారు.